తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110

**వినోదాత్మక చిత్రం సింగిల్ నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ**

మిగతాది 8లో

## ఇదండీ..కబురు..




సంపుటి : 23 సంచిక : 142 | గురువారం మే 08 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్




**కబురు న్యూస్,హైదరాబాద్,మే 07:**
'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్దం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు.

2లో..



## శంషాబాద్ లో సందడే సందడి - 10 దేశాల అందగత్తెలు రాక

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 07:**
72వ మిస్ వరల్డ్ వేడుకలకు భాగ్యనగరం హైదరాబాద్ వేదిక కానున్న సంగతి తెలిసిందే.. ఈ వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేసింది.. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటికే వివిధ దేశాల నుంచి అందగత్తెలు, విదేశీ అతిధులు హైదరాబాద్ చేరుకున్నారు. కాగా.. ఇవాళ 10 దేశాల అందగత్తెలు హైదరాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలో శంషాబాద్ విమానాశ్రయంలో సందడి నెలకొంది.బుధవారం ( మే 7 ) హైదరాబాద్ కు చేరుకున్న అందగత్తెల్లో మిస్ లాట్వియా మరీజా ఎలిజబెట్ మిసురోవా, మిస్ కజకిస్తాన్ సబీనా ఇద్రోసోవా, మిస్ సింగపూర్ డెల్వినా కాటెరినా కె లూథర్, మిస్ డెన్మార్క్ ఎమ్మా హేస్ట్ థామ్సెన్, మిస్ మంగోలియా ఎర్డెన్సువ్డ్ బాట్బయార్, మిస్ నికరాగ్వా రోడ్రిగ్జు గు లు ఉన్నారు.

2 లో

## ఇది సన్నాహక చర్యే.. ఎవరూ భయపడొద్దు: సీవీ ఆనంద్



**కబురు న్యూస్,హైదరాబాద్,మే 07:**
కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సాయంత్రం 4 గంటలకు సైరన్ మోగించినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల్లో అప్రమత్తత పెంచడానికి ఇదో సన్నాహక చర్యేనని.. దీనిపై ఎవరూ భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్‌లో సివిల్ మాక్‌డ్రిల్ పూర్తయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

2 లో



## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు.. 26 మంది మావోయిస్టులు మృతి



**కబురు న్యూస్,చర్ల మే 07:**
తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ మేరకు అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.

2 లో

## పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల.. సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు..

- ఏపీ తరహాలో అందరినీ ఒకే కేటగిరిగా పరిగణించాలని రిక్వెస్ట్
- త్వరలోనే ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తామన్న మంత్రి



2 లో

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 07:**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు, సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న జీతాలకు రూ. 62 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. ఫీల్డ్‌అసిస్టెంట్లుబుధవారం (మే 7) హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సీఎం దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి జీతాలు విడుదల చేయించిన సీతక్కను సన్మానించారు.ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వారిని వివిధ కేటగిరీలుగా విభజించడం వల్ల తము నష్టపోతున్నామని.. అందరినీ ఒకే కేటగిరిగా పరిగణించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మంత్రిని కోరారు. ఏపీలో అనుసరిస్తున్నట్లుగా తెలంగాణలో కూడా అందరినీ ఒకే కేటగిరిగా పరిగణించాలన్నారు.



## కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

**కబురు న్యూస్,న్యూఢిల్లీ, మే 07:**
కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు.

2 లో



## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 07:**
ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మిగతాద్ది 2 లో

## నూడుల్స్ తిని భర్త మృతి.. భార్యపై అనుమానం..!



2 లో

**కబురు న్యూస్,జూలూరుపాడు మే 07:**
పూడ్చి పెట్టిన యువకుడి మృతదేహాన్ని పోలీసులు వెలికి తీసిన ఘటన మంగళవారం జూలూరుపాడులో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జూలూరుపాడు ఎస్సీకాలనీకి చెందిన కత్తి రాములు, నాగమణి దంపతుల కుమారుడు కత్తి అరవింద్ (26) ఇటీవల మృతి చెందగా.. మృతిపై అనుమానాలున్నాయని తండ్రి రాములు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

మొదటిపేజీ తరువాయి

అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## సంపాదకీయం




# ప్రాణంపోసే నిర్ణయం

అనునిత్యం నెత్తుటి చరిత్ర రచిస్తున్న రహదారులపై దుర్మరణాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక మంచి ప్రయత్నం చేసింది. సోమవారం విడుదలైన ఒక నోటిఫికేషన్ ప్రకారం ఇకపై రోడ్డు ప్రమాదాల్లో చిక్కుకున్నవారికి ఆస్పత్రుల్లో నగదురహిత చికిత్స వెనువెంటనే అందుతుంది. ప్రమాద బాధితులకు లక్షన్నర రూపాయల వరకూ చికిత్స సదుపాయం లభించటంతోపాటు వారం రోజుల వరకూ వైద్య సేవలు పొందే వెసులుబాటునిచ్చారు.దేశంలో ఏ రోడ్డుపై ప్రమాదం జరిగినా ఈ పథకం వర్తిస్తుందని నోటిఫికేషన్ చెబుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నాక 2015 జూలైలో 'మన్ కీ బాత్' కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలను ప్రస్తావించారు. బాధితులకు చికిత్స చేయటంలో ఆస్పత్రులు వెనుకంజ వేయకుండా నగదురహిత వైద్యానికి వీలుకల్పిస్తామని ఆ సందర్భంలోనే చెప్పారు. అది ఇన్నాళ్లకు సాకారమైంది. ప్రమాదాల నియంత్రణకు కేంద్రం అనేక చర్యలు తీసుకుంటూనేవుంది. కానీ పెద్దగా ఫలితాన్నిస్తున్న జాడ కనబడదు. ఏటా వెల్లడయ్యే గణాంకాలే ఇందుకు సాక్ష్యం. కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మొన్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మాట్లాడుతూ ఏటా మన రహ దారులపై దాదాపు 4,80,000 ప్రమాదాలు సంభవిస్తున్నాయని, 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు అందరూ దిగ్భ్రాంతి చెందారు. ఈ ప్రమాద మృతుల్లో 60 శాతం మంది 18%-%34 యేళ్ల మధ్య వయస్కులేనని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా తన మంత్రిత్వశాఖ నిస్సహాయతను కూడా వివరించారు. 2024 ఆఖరుకల్లా రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య 50 శాతం మేరకు తగ్గించాలని నిర్ణయించుకున్నా ఏమాత్రం సాధ్యపడలేదని, పైపెచ్చు అవి మరింత పెరిగాయని ఆయన ఒప్పుకున్నారు. ప్రమాదాల నివారణ మాట అటుంచి బాధితులకు సకాలంలో వైద్యసాయం అందితే చాలామందిని మృత్యుముఖం నుంచి బయటకు తీసుకురావొచ్చని నిపుణులు ఎప్పటినుంచో ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవిస్తే చికిత్స ఆలస్యం కావటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ డబ్బు విదిలిస్తే తప్ప చికిత్సకు ముందుకురాని ఆస్ప త్రుల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది గమనించే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకంలో క్షతగాత్రులకు తక్షణ వైద్యసాయం అందే వెసులుబాటు కల్పించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక అదికాస్తా ప్రపంచంలో రోడ్డు ప్రమాదాల బెడదపై నాలుగేళ్లక్రితం ఐక్యరాజ్యసమితి దృష్టి సారించింది. 2021%-%30 మధ్య ఈ ఉదంతాల్లో మరణాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని లక్ష్యనిర్దేశం చేసింది. ఆ మాటెలా వున్నా కేవలం పెను వేగంతో వెళ్లే వాహనాల వల్లనే ప్రమాదాలు చోటుచేసుకుంటా యన్నది నిజం కాదు. మొన్న మార్చిలో జరిగిన సదస్సులో కేంద్రమంత్రి గడ్కరీయే ఈ విషయాన్ని ఇరుకురోడ్డని, మలుపు వున్నదని, వేగం తగ్గించాలని సూచించే బోర్డులూ, మార్కింగ్‌లూ అవసరమైనచోట్ల లేకపోవటం దగ్గర్నుంచి నిర్మాణపరంగా వుండే లోపాల వరకూ అనేకానేక మైనవి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సివిల్ ఇంజనీర్లు మొదలుకొని కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్ల వరకూ ఎవరికీ దీనిపై జవాబుదారీతనం లేదు. సవివర ప్రణాళికా నివేదిక (డీపీఆర్)లు నాసిరకంగా వున్నా అడిగేవారు లేరు. ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి రావటం వల్ల లోపాలను ముందు గానే సులభంగా పసిగట్టడం సాధ్యమవుతోంది. వాటిని అనుసరిద్దామన్న ఆలోచన కూడా రాదు. అతి తక్కువ ప్రమాదాలు జరుగుతున్న ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, స్పెయిన్ దేశాల్లో ఎలాంటి విధానాలు అనుసరిస్తున్నారో గమనించి, వాటిని అమల్లోకి తెచ్చినా ఎంతో ప్రయోజనం అసలు మన రోడ్ల నాణ్యతకూ, అమ్మే వాహనాలకూ సంబంధమే లేకుండా పోయింది. అమ్మ కాలు పెంచుకోవటం కోసం అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి, బ్యాంకు లోన్ల సదుపాయం కల్పించి జనంలో వ్యామోహాన్ని పెంచటం రివాజైంది. ద్విచక్ర వాహనాలు సైతం వాయు వేగంతో పోయేలా డిజైన్ చేస్తుంటే...అవి నిండా ఇరవయ్యేళ్లు లేనివారి చేతికొస్తుంటే ప్రమాదాలు జరగటంలో వింతేముంది? రోడ్డు ప్రమాదాల విషయంలో సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని అప్పటి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎస్ రాధాకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కేరళ, యూపీ, నాగాలాండ్ మినహా మరే రాష్ట్రమూ రహదారి భద్రతకు సంబంధించిన విధానమే రూపొందించుకోలేదని ఆ కమిటీ నివేదిక ఎత్తిచూపింది. డ్రైవింగ్ లైసె న్సుల జారీలో, భద్రతా నిబంధనల అమలులో ప్రభుత్వాలు అలసత్వాన్ని చూపుతున్నాయని చెప్పింది. ఇప్పటికైనా అన్ని రాష్ట్రాలూ ఈ లోపాలన్నిటినీ సరిదిద్దుకున్నాయో లేదో సందేహమే! తొలి గంటలో చికిత్స ప్రారంభిస్తే గాయపడినవారిలో కనీసం 50 శాతంమందికి ప్రాణాపాయం తప్పుతుందని వైద్య నిపుణులంటున్న మాట. గతంలో అయితే అసలు ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఆస్పత్రికి తరలించటానికి ఎవరూ ముందుకొచ్చేవారు కాదు. పోలీసులు తమనే అనుమాని తులుగా చూస్తారని, కోర్టుల చుట్టూ తిరగాల్సివస్తుందని చాలామంది ఇందుకు సంబంధించిన నిబంధనలు మార్చాక ఈ విషయంలో చాలా మార్పువచ్చింది. నగదు రహిత చికిత్స అందించటానికి వీలుకల్పించే చర్య ప్రశంసనీయమైనది. కానీ అంతకన్నా ముందు ప్రమాదా లకు దారితీస్తున్న పరిస్థితుల్ని చక్కదిద్దటానికి ప్రయత్నించాలి. అన్ని స్థాయుల్లో జవాబుదారీతనం నిర్ణయించాలి. అప్పుడుగానీ ప్రమాదాల నియంత్రణ సాధ్యంకాదు.

# కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు..

## 26 మంది మావోయిస్టులు మృతి

మొదటిపేజీ తరువాయి

ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

# ఇది సన్నాహక చర్యే.. ఎవరూ భయపడొద్దు: సీవీ ఆనంద్

మొదటిపేజీ తరువాయి

"పారిశ్రామిక సైరన్‌లు, పెట్రోల్ వాహనాల సైరన్లు, పోలీస్ సైరన్లు మోగించాం. సైరన్ మోగగానే ఎక్కడి వారు అక్కడే ఉండాలని సూచించాం. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని రకాల సూచనలు ఇచ్చాం. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్టు సమాచారం అందించాం. అన్ని శాఖల అధికారుల పనితీరు, స్పందన ఎలా ఉందో ఈ మాక్‌డ్రిల్స్ ద్వారా గుర్తించాం. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖ, విద్యుత్, రవాణా, ఇతర శాఖల వారంతా ఆయా ప్రాంతాలకు తరలి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు తరలించడం, మంటల్ని అదుపుచేయడం వంటి చర్యలు చేపట్టారు. ఫైరింజన్లు, అంబులెన్సుల రాకపోకలకు ట్రాఫిక్ పోలీసులు క్లియరెన్స్ ఇచ్చారు. వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. క్షతగాత్రులను కాపాడేందుకు ఆస్పత్రులకు స్ట్రెచర్లపై తరలించారు. ఇదంతా ప్రజల్లో అప్రమత్తత పెంచేందుకు సన్నాహక చర్య మాత్రమేనని తెలియజేస్తున్నాం. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వ శాఖలు ఏ విధంగా భాగస్వామ్యం అవుతాయో మాక్ డ్రిల్ ద్వారా చేశాం. దీంట్లో కొన్ని లోపాలు కూడా ఉన్నాయి. అందరం కూర్చుని సమీక్షించి అధిగమించేందుకు కృషిచేస్తాం. విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఎలాంటి సన్నద్ధత అవసరమో వాటిని మెరుగుపరుచుకొనేందుకు చర్యలు తీసుకుంటాం. తప్పుడు వార్తలు నమ్మవద్దని ప్రజల్ని కోరుతున్నాం. ఏ సహాయం కావాలన్నా 112కు ఫోన్ చేయొచ్చు" అని సూచించారు.

# పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల..

## సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు..

మొదటిపేజీ తరువాయి

అలాగే జీతాల్లో కోత విధించేందుకు తెచ్చిన 4779 సర్క్యులర్‌ను రద్ద చేయాలని కోరారు.ఈ మేరకు తక్షణం స్పందించిన మంత్రి సీతక్క.. సంబంధిత అధికారులకు ఏపీ విధానాన్ని అధ్యయనం చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జీతాల్లో ఎలాంటి కోతలు లేకుండా.. వారితో చేయించుకున్న పనికి వేతనం దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడ్జెట్ తో సంబంధం లేని పాలనపరమైన సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది సంఘాలు ప్రతినిధులతో త్వరలో సమావేశ నిర్వహిస్తామని సీతక్క హామీ ఇచ్చారు.

# శంషాబాద్ లో సందడే సందడి

## - 10 దేశాల అందగత్తెలు రాక

మొదటిపేజీ తరువాయి

వీరితో పాటు పలువురు విదేశీ అతిథులు హైదరాబాద్ కు చేరుకున్నారు. వీరికి శంషాబాద్ విమానాశ్రయంలో సాంప్రదాయ పద్దతిలో స్వగతం పలికారు అధికారులు అయితే.. పాకిస్తాన్ భారత్ మధ్య తాజా పరిస్థితుల నేపథ్యంలో మిస్ వరల్డ్ వేడుకలపై సందిగ్ధత నెలకొంది. భారత్ పాక్ మధ్య యుద్ధవాతావరణమే సందిగ్ధతకు కారణం. తాజా పరిస్థితుల నేపథ్యంలో నిర్వాహకులు షెడ్యూల్ మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. భద్రతాపరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్న క్రమంలో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై డైలమాలో పడ్డారు నిర్వాహకులు. షెడ్యూల్ మార్పుపై ఇవాళ సాయంత్రం అధికారిక ప్రకటన విడుదలయ్యే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మరి, మిస్ వరల్డ్ పోటీల షడ్యూల్ లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయో చూడాలి.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి

ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

మొదటిపేజీ తరువాయి

భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# నూడుల్స్ తిని భర్త మృతి..

## భార్యపై అనుమానం..!

మొదటిపేజీ తరువాయి

తహసీల్దార్ స్వాతిబిందు సమక్షంలో జేసీబీ సాయంతో సమాధి తొలగించి పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీశారు. ఫోరెన్సిక్ నిపుణులు రమణమూర్తి ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి, సీఐ ఇంద్రసేనారెడ్డి వివరాలు వెల్లడించారు. ఐదు నెలల కిందట అరవింద్‌కు ఏన్కూర్‌కు చెందిన సింధుతో వివాహమైంది. గత నెల 1వ తేదీన పుట్టింటికి వెళ్లిన సింధు అత్తగారింటికి వచ్చింది.ఏప్రిల్ 2న ఫ్రైడ్ రైస్, నూడుల్స్ తిన్న అరవింద్ విరేచనాలు, వాంతులు కావడంతో ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించారు. 7వ తేదీన అరవింద్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కొత్తగూడెం ఆస్పత్రికి తరలించగా.. ఐదు రోజుల అనంతరం ఖమ్మం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 16న మృతి చెందాడు. కాగా, ఈ నెల 4న మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని వెలికితీసి, తహసీల్దార్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించామని సీఐ పేర్కొన్నారు. ఎస్ఐ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ సీహెచ్ ఆదినారాయణ, పంచాయతీ సెక్రటరీలు హరిబాబు, లక్ష్మణ్, పోలీసులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి-ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు- తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు- అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు-ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు-న్నట్లు- సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటు-ంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది.

# పెగడాపల్లిలో అల్లూరి సీతారామరాజు కు ఘన నివాళులు...



**కబురు న్యూస్,బోధన్ మే 07..**
బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు అర్పించారు. బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గ్రామంలో గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా, భరతమాత స్వేచ్ఛకై తృణప్రాయంగా ప్రాణాలను అర్పించిన వీర మాన్య యోధుడు విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, మేడి రవి, నర్సారెడ్డి, లింగారెడ్డి, రవి, గణేష్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జన్మోత్సవ వేడుకలు...







**కబురు న్యూస్,బోధన్ మే07..**
వైశాఖ శుద్ధ దశమి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ జన్మోత్సవం సందర్భంగా బుధవారం బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద గల శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు ఆలయంలో అమ్మ వారిని దర్శించుకుని అమ్మవారికి నూతన వస్త్ర అలంకరణ, అష్టాదశ దశ పండ్ల రసాలతో అభిషేకాలు, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన పూల అర్చనలతో భజనలు, కీర్తనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు.కొత్త రాజేశ్వర్, గంజి వెంకటేశం, పబ్బ మురళి, కంటాల రమేష్, కన్నె సంతోష్, వాసర గంగాధర్, గంగం కిరణ్, పార్శి శ్రీధర్, శక్కర్ నగర్,కొత్త బస్టాండ్,ఎల్.బి.ఎస్.నగర్, రాకాసిపేట్,పోస్ట్ ఆఫీస్ ఏరియాల ఆర్యవైశ్య సంఘ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# నిజమైన పేదవారికే ఇందిరమ్మ ఇండ్లు.. పోచారం



**కబురు న్యూస్ బాన్సువాడ మే 07:**
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను నిజమైన పేదవారికి లబ్ధి చేకూర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలో బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్ మండల ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకులు జరగకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారులను ఎంపిక చేసే బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులదేనన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, పిడి విజయపాల్ రెడ్డి, డిఎల్పిఓ సత్యనారాయణరెడ్డి,తహసిల్దార్ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంపీడీవో ముజాహిద్,మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, గురు వినయ్,పిట్ల శ్రీధర్, రెంజర్ల సాయిలు, అమీర్ చావుస్, పాశం రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

**- సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి...**







**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,మే 07 :**
గంజాయి,క్లోరోఫామ్,అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు.మత్తు పదార్థాల రవాణాపై నిరంతరం నిఘాను కొనసాగించాలని,ఎలాంటి సమాచారం తెలిసినా పరస్పరం పంచుకుంటూ వీటి నిరోధానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం,రవాణా తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులకు పలు సూచనలు చేశారు.యువత ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా అన్ని విద్యా సంస్థలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని,మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల లోపు పాన్ షాపులు, ఇతర దుకాణాలలో సిగరెట్లు, గుట్కాలు,నికోటిన్ కలిగిన పదార్థాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఎవరైనా మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలకు అలవాటుపడితే వారికి డీ అడిక్షన్ సెంటర్లో చేర్పించి,ఆ అలవాటును మానుకునేలా చూడాలన్నారు.మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిషేదిత ఔషధాలను విక్రయించకుండా గట్టి నిఘా ఉంచాలని, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖ ద్వారా కూడా తనిఖీలు జరిపిస్తామని తెలిపారు.ముఖ్యంగా జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ,ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుండి వివిధ మార్గాల ద్వారా గుట్టుగా ఇక్కడికి తరలిస్తున్నారని అన్నారు. ఎక్కువగా రైలు మార్గం ద్వారా రవాణా చేసే అవకాశాలు ఉన్నందున రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని,తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు వాటి వినియోగాన్ని నియంత్రించవచ్చని అన్నారు.గంజాయికి ప్రత్యామ్నాయంగా ఓ.పీ.ఎం చాకొలేట్ లు వంటి వాటిని వినియోగిస్తారని,స్థానికంగా వాటిపై నిషేధం ఉన్నందున అలాంటి వాటి విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మూతపడిన పరిశ్రమలలో బాయిలర్లను వినియోగిస్తూ అల్ప్రాజోలం తయారు చేసే అవకాశాలు ఉన్నందున,అలాంటి ప్రదేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.పోలీస్,ఎక్సయిజ్,రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని హితవు పలికారు. గత నెలలో జిల్లాలో ఐదు కిలోల వరకు గంజాయి నిల్వలను,1.5 కిలోల అల్ప్రాజోలంను పట్టుకోవడం జరిగిందని ఈ సందర్భంగా సీ.పీ వివరించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఐఈఓ రవి కుమార్,వ్యవసాయ,విద్య,అటవీ,రవాణా,వాణిజ్య పన్నులు,ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి యువత సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలి

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మే 07 :**
అల్లూరి సీతారామరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.బుధవారం సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నగరంలోని కోటగల్లిలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాల వేసి ఆయన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,స్వాతంత్ర పోరాటంలో అల్లూరిది ఒక ప్రతేక అధ్యాయమన్నారు.అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో మత్తు పదార్థాలపై అవగాహన..













**కబురు న్యూస్,బోధన్ మే 07..**
మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏసీపీ సుబ్బా రామిరెడ్డి సూచించారు. బుధవారం బోధన్ పట్టణంలోని తట్టికోట్, బెల్లాల్, శక్కర్ నగర్ లలో కల్తీ కల్లు, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్స్ ఏసీపీ సుబ్బారామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు కల్తీ కల్లు సేవించవద్దని, అలాగే డ్రగ్స్ వాడొద్దని వాటికి దూరంగా ఉంటూ ప్రజలు తమ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు.
కల్తీ కల్లులో అల్ఫోజంను మోతాదుకు మించి కలపడంతో సేవించిన వారిలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. మత్తు పదార్థాలు తీసుకున్న వారిలో మెదడుపై ప్రభావం చూపడంతో మతిస్థిమితం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ కల్తీ కల్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకర జీవితం గడపాలని సూచించారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్ స్టాండ్ చేరుకుని తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్ల కార్డులు చేత పట్టుకుని ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎక్సయిజ్ సీఐ భాస్కర్, డా. జవేరియా, ఐసీడీఎస్ ఆసియా బేగం, స్వప్న తదితరులు పాల్గొన్నారు.


# ఆపరేషన్ సిందూరును స్వాగతిస్తున్నాం

**- న్యాయవాద పరిషత్...**



**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,మే 07:**
పాకిస్తాన్,పాక్ అక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడి చేసి ధ్వంసం చేయడాన్ని స్వాగతిస్తుందని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు.తీవ్రవాదులే లక్ష్యంగా భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ పై దాడి చేసి విజయం సాధించడం పట్ల దేశ ప్రజలందరూ సెల్యూట్ చేస్తూ గౌరవిస్తున్నారనీ,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వనికి దేశ ప్రజలందరూ మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు.దేశ సార్వభౌమత్వానికి సవాలు విసిరి హిందు పౌరులను లక్ష్యంగా చేసుకున్న పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలను పూర్తిగా సైనిక చర్యల ద్వారా అంతమందించాలని కోరారు.పాకిస్తాన్ ను తీవ్రవాద దేశంగా అంతర్జాతీయంగా ప్రకటించేందుకు ఐక్యరాజ్య సమితి ప్రపంచ దేశాల ద్వారా భారత ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మే 07 :**
నిజామాబాద్ పట్టణంలోని రోడ్లు భవనాల విశ్రాంతి గృహంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి 15 చెక్కులను దాదాపు 12 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు.పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని,రుణమాఫీ చేసి చూపించామని, రైతు భరోసా అందిస్తున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.రాజీవ్ యువ వికాసం పథకముద్వర నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు.

# ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మే 07 :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఐక్యవేదిక ఆధ్వర్యంలో అందాల పోటీలకు వ్యతిరేకంగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. 72 మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఆందోళనలు ఉధృతం చేస్తున్నాయి.ఈ సందర్భంగా నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సంధ్య,ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు అరుణ,స్త్రీ ముక్తి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పోసాని,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ,రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్నహత్యలు,అత్యాచారాలు,దాడులు,విద్యా,వైద్యం,ఉద్యోగం,ఉపాధి,అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు,ఇండ్ల నిర్మాణం,పింఛను వీటి మీద దృష్టి



పెట్టకుండా మిస్ వరల్డ్ అందాల పోటీల మీద ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రంలో ఉన్న పెట్టుబడిదారులకు, ఆదాయం పెంచే పోటీలపై ప్రత్యేక దృష్టి పెట్టడం సీఎం మానుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకన్న ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత అమలు పరుస్తారేమో అని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న వారందరికీ నిరుత్సాహపరిచే విధంగా ఈ పోటీలను పెట్టడం కరెక్ట్ కాదని మహిళా సంఘాలు,సీఎంకి లేఖలు పంపినా కూడా ఆలోచన విధానంలో ఎలాంటి మార్పు లేకపోవడం బాధాకరం అన్నారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి,నాయకులు అమూల్య,మంజుల,గీత,పిఓడబ్ల్యు కార్యదర్శి భారతి, నాయకులు సంజన,లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు,పిడిఎస్యు జిల్లా నాయకులు సంతోష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా వాసవి మాత దినోత్సవ వేడుకలు



**కబురు న్యూస్ బాన్సువాడ మే 7:**
బాన్స్వాడ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీనివాస్ శర్మ వేదమంత్రోత్సవాల మధ్య అమ్మవారికి కుంకుమార్చన, పంచామృతంతో అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు నార్లరత్నకుమార్, నార్ల సురేష్ గుప్తా, మహిళ సంఘ సభ్యులు నార్ల భాగ్యలక్ష్మి, పవిత్ర, చిదుర శ్వేత, రుద్రంగి ఉదయ, నార్ల శోభ, నాగుడుగామా భారతి, రుద్రంగి గంగాధర్, చిదుర రమేష్, చిన్నంమవర్ రామ్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

# కల్తీ కల్లు పై అవగాహన...









**కబురు న్యూస్,బోధన్ మే 07..**
బోధన్ నియోజకవర్గంలోని సాలూర, మండలంలోని పెగడాపల్లి, కల్దుర్కి, రాంపూర్ గ్రామాలలో కల్తీ కల్లుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కల్తీ కల్లు తాగడం వలన మానసికంగా క్రుంగి అనారోగ్యానికి గురువుతారని కల్తీ కల్లుకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు కావద్దాన్నారు. టీజీ న్యాబ్ ఏసీపీ సోమనాథం,రూరల్ సీఐ విజయ్‌బాబు,ఎస్ఐ మచ్చేందర్‌రెడ్డి, శిక్షణ ఎస్ఐ రమ, ఎక్సైజ్ ఎస్ఐ జలీల్ అహ్మద్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థలు నివారణకై ప్రతి ఒక్కరు సహకరించాలి



**కబురు న్యూస్,ఏర్గట్ల,మే 07 :**
డ్రగ్స్,కల్తీ కల్లు లాంటి మత్తు పదార్థాల నివారణకై ప్రతి ఒక్కరు పాటు పడాలని ఏర్గట్ల ఎస్సై బి.రాము,ఎక్సైజ్ ఎస్సై మానస టీఎస్,ఎన్ఏబి ఎస్సై జీవన్ రెడ్డి,మండల వైద్యాధికారిని రక్షిత రెడ్డి అన్నారు.జిల్లా సిపి ఆదేశాల మేరకు మండల కేంద్రం ఏర్గట్ల లోని రైతు వేదిక భవనంలో యువకులకు,ప్రజలకు డ్రగ్స్,కల్తీ కల్లు లాంటి మత్తు పదర్థం వలన జరిగే నష్టం పై బుధవారం అవగహన కల్పించారు.ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ,యువత డ్రగ్గ,కల్తీ కల్లు లాంటి మత్తు పదార్థాలకు అలావాటు పడి బానిస కావద్దని,వాటి వలన శరీరంలోని నాడీ వ్యవస్థ దెబ్బతిని శరీరాన్ని విచ్చిన్నం చేస్తాయని,జీవితాలు నాశనం అవుతాయాని అన్నారు.యువత వారి భవిష్యత్తు కోసం మంచి మార్గాన్ని ఎంచుకోవాలని,చదువుకోని ఉన్న స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు,కుటుంబ సభ్యులకు మంచి పేరు ప్రతిష్ట తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా పలువురు యువతకి క్రికెట్ బ్యాట్లు ఇట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు,డాక్టర్ తో పాటు ఏపివో శ్యామ్,మండల వ్యవసాయధికారి వైష్ణవ్,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు









- ధాన్యం నిల్వల కోసం అదనపు గోడౌన్లు గుర్తించాలి...
- కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్...
- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశం...

**కబురు న్యూస్,నిజామాబాద్,మే 07 :**
రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.రైతుల నుండి సేకరించిన ధాన్యాన్నివెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు,తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారులో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు,బాల్కొండ మండల కేంద్రంలో,మోపాల్ మండలం వెంచిర్యాలలో పీఏసీఎస్, ఐకేపీ మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు.రైతులను పలుకరించి,ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.కేంద్రాలకు ఎప్పుడు ధాన్యం తీసుకువచ్చారు,ఎన్ని రోజులకు తూకం జరిగింది,కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా,సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి,మిల్లులకు తరలించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు.అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని,హమాలీలు,లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు.జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు.ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు.రైతులు ఇబ్బందులకు గురికాకూడదని,నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు.ముఖ్యంగా ఈసారి పెద్ద మొత్తంలో ధాన్యం దిగుమతులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వెంటదివెంట ధాన్యం సేకరణ జరుపుతూ,మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,ఐకేపీ డీపీఎం సాయిలు,స్థానిక అధికారులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.


# డీఈవో అశోక్ కు సన్మానం



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మే 07 :**
రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల ఎంసీహెచ్ ఆర్డీలో మూడు రోజులపాటు నిర్వహించిన ట్రైనింగ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి పురస్కారం అందుకున్న జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ ను బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.డీఈవోను సంఘం నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,అసోసియేట్ అధ్యక్షుడు ఎ.మోహన్,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,కోశాధికారి రాజు,గౌరవ సలహాదారులు రమణ స్వామి,మాక్లూర్ మండల బీసీటీయూ అధ్యక్షుడు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో కొరియోగ్రాఫర్ వీరేందర్ రెడ్డి మృతి

**కబురు న్యూస్,హైదరాబాద్ టౌన్,,మే 07 :**



రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ కుతుబ్ ఆర్కేట్?లో జరిగిన అగ్నిప్రమాదంలో కొరియోగ్రాఫర్ వీరేందర్ రెడ్డి (38) మృతి చెందాడు. బెడ్రూమ్?లోని ఏసీ నుంచి మంటలు చెలరేగి.. గది అంతా దట్టంగా పొగ అలుముకోవడంతో ఊపిరి ఆడక అతడు మరణించాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.వీరేందర్ రెడ్డి పలు సినిమాల్లో కొరియోగ్రాఫర్?గా పని చేసి మంచి పేరు సంపాదించుకున్నాడు. చిన్న వయస్సులోనే ఇలా అర్ధాంతరంగా మరణించడంతో వీరేందర్ రెడ్డి మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. వీరేందర్ రెడ్డి మృతికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. వీరేందర్ రెడ్డి మరణానికి అగ్ని ప్రమాదామేనా..? మరేదైనా కారణం ఉందా..? అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ ఘటనకు సంభందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అల్లూరి సీతారామరాజుకు టీయూసీఐ విప్లవ నివాళి

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,,మే 07 :**
మన్యం వీరుడు,స్వాతంత్ర్యోద్యమ గెరిల్లా పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లిలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించారు.ఈ సందర్భంగా టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ,భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మట్టి లాంటి మనుషులను మర ఫిరంగులుగా చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.అటవీ భూములపై ఆదివాసీలకే హక్కులు ఉండాలని విదేశీ, పరాయి పెత్తనాలను ధిక్కరించిన ధీశాలి అని



అన్నారు.ఆదివాసీ,గిరిజనుల హక్కులను కాలరాస్తున్న నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను అల్లూరి స్ఫూర్తితో ప్రతిఘటించాలన్నారు.అడవులపై ఆదివాసులు,గిరిజనులకే హక్కులు ఉండాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు.దోపిడీ పీడనలు లేని సమసమాజం కోసం,మతోన్మాదానికి,సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే అల్లూరికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్ జిల్లా నాయకులు లింగం లక్ష్మణ్ రాజేశ్వర్ లక్ష్మీనారాయణ,గంగాధర్ అన్వర్ మల్లేష్ మోహన్ దేవిదాస్ విశ్వనాథ్ ధర్మపురి,రమేష్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కు పాదం

- అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి
- ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు
- మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీకి అందించండి
- సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం
- ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం
- సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు



**కబురు న్యూస్,గోదావరిఖని మే 07:** శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది.
మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన, ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు మరియు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది.
గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.com కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

# మున్సిపల్ కమిషనర్ సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**కబురు న్యూస్, జమ్మికుంట మే 7:** జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి వినపత్రం సమర్పించిన యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు పింగిలి చైతన్య రమేష్, దొడ్డే సంధ్య నవీన్ ఇటీవల జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పనుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుకుగాను అందుకు కృషి చేసిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ను యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పింగళి చైతన్య రమేష్, దొడ్డి సంధ్య నవీన్ లు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పింగిలి చైతన్య రమేష్ మాట్లాడుతూ ఆస్తి పనుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుగాను తెలంగాణ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి మూడు కోట్ల నిధులను జమ్మికుంట మున్సిపాలిటీకి మంజూరు చేసినందుకు గాను జమ్మికుంట ప్రాంతానికి చెందిన యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో నిరుద్యోగులకు జమ్మికుంట గ్రంథాలయంలో సరైన వసతులు లేక కరీంనగర్ హన్మకొండ వరంగల్ హైదరాబాద్ వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది దీనివల్ల నిరుద్యోగుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడడమే కాకుండా చదివించే స్తోమత లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నామనే మానసిక ఇబ్బంది నుండి మరియు తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని కలిగిస్తున్నామని ఆవేదనను దృష్టిలో ఉంచుకొని కుంగిపోతున్నారు కావున నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చగల మన జమ్మికుంట గ్రంథాలయంలో 15 లక్షల విలువ గల పుస్తకాలు తో పాటు త్రాగునీటి వసతి కుర్చీలు మరియు బాత్రూంలు సమకూర్చగలరని అలాగే జమ్మికుంట పట్టణ జనాభా పెరుగుదల దృష్ట్యా మంచినీటి ఎద్దడి ఒక లక్ష యాభై వేల లీటర్ల సౌకర్యం గల మంచినీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయగలరని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సజ్జత్ అలీ, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజకుమార్, పాతకాల రమేష్,మండల అధ్యక్షుడు బొడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 22వ వార్డ్ అధ్యక్షులు మలుగూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్, క్రాఫ్ట్స్ డ్రాయింగ్, పెయింటింగ్ ఉచిత శిక్షణ తరగతులు




**కబురు న్యూస్, గోదావరిఖని మే 07:** నాలుగు సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఆర్ట్స్, క్రాఫ్ట్స్, డ్రాయింగ్ పెయింటింగ్ వేసవి ఉచిత శిక్షణ తరగతులను గోదావరిఖనిలో నిర్వహిస్తున్నట్లు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్. సురభి శ్రీధర్ తెలిపారు. ఈ శిక్షణ పై ఆసక్తి ఉన్న పిల్లలు ఈనెల 12 తేదీ లోపు, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫొటోస్ లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్ ను సంప్రదించగలరని తెలిపారు.

# ప్రజల ప్రాణాలు కాపాడడమే నా బాధ్యత



- ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

**కబురు న్యూస్, గోదావరిఖని మే 07:** ప్రజల ప్రాణాలు కాపాడడమే నా బాధ్యత అని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ప్రాణం అమూల్యమని, రోడ్డు ప్రమాదాల నుండి మన ప్రాణాలను కాపాడుకోవడంలో హెల్మెట్ ముఖ్యపాత్ర పోషిస్తుందనీ, ప్రభుత్వంగా, పోలీస్ విభాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం బాధ్యత మాత్రమే కాదు, మానవీయ విధి కూడా అన్నారు. యువత హెల్మెట్ ధరించడం అవసరమనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా పంచడం జరుగుతుందన్నారు. అలాగే ట్రాఫిక్ డిపార్టుమెంట్ అధికారి జ్యోతి మాట్లాడుతూ ప్రతి రోజు జరిగే రోడ్డు ప్రమాదాలలో చాలా వరకు హెల్మెట్ లేకపోవడం వల్లే తీవ్ర దుస్థితులు ఏర్పడుతున్నాయనీ, అందుకే పోలీస్ శాఖ ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్, డిసిపి అడ్మిన్ రాజు, ఏసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి జానీ నరసిమ్ములు, ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్, సంతోష్ కుమార్, రామరాజు, సంబంధిత సిబ్బంది అధికారులు నగర పోలీస్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, మోటార్ బైక్ యూనియన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగ అమ్మవారి జయంతి ఉత్సవాలు





**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,,మే 07 :** శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా కిసాన్ గంజ్ ఆర్యవైశ్య పట్టణ సంఘంలో నిర్వహించిన వేడుకలకు ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రతేక పూజ కార్యక్రమాలు,అమ్మవారికి నామకరణ,డోలారోహనం,అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆర్యవైశ్య కుల దైవం అయినా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతరదేశాల్లో ఉన్న ఆర్యవైశ్య సోదరి,సోదరీమణులు జరుపుకోవడం హైందవ జాతి జీవన విధానం,సనాతన హిందూ ధర్మాన్ని రక్షిండమే అవుతుందన్నారు.వాసవి మాత ఆశీర్వాదంతో భారత్ - పాకిస్తాన్ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని అన్నారు.అమ్మవారి ఆశీర్వాదంతో దేశం సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక పంటలు పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘ పెద్దలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరిగోస పడుతున్న రైతులు.. పట్టించుకోని అధికారులు



**కబురు న్యూస్, అందోలు మే7 :** ఆరుగలం శ్రమించి పంటను పండిస్తే దాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ అధికారులు నీళ్ల రక్తం వహించడంతో రైతన్నలు వరిగోసులు పడక తప్పడం లేదు. చేతికొచ్చిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబోసుకున్న రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క వాతావరణ శాఖ వర్షాలు ఉన్నాయని హెచ్చరిస్తుండడంతో మరోపక్క ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో రైతులు తమ తమ వరికుప్పల వద్ద కాపలాదారులుగా పడి ఉంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని రైతన్నలు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం తాగడానికి నీటి సౌకర్యం లేక ఎండలో చెట్ల నీడకు కూర్చునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ ఇప్పటికైనా ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తే కొంతవరకు తమకు మేలు జరుగుతుందని రైతులు కోరుతున్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృతిమకాలు అందజేత



**కబురు న్యూస్, జమ్మికుంట మే 7:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మ్యాకమల్ల మొగిలి అనే కార్మికునికి ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో అతనికి భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అందించడం జరిగింది వారు నరహరి ఐఏఎస్ అధికారి కి ధన్యవాదాలు తెలియజేశారు

# ఘనంగా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**కబురు న్యూస్, గజ్వేల్ మే 07:**
సకల గుణ సంపన్నులు ఆర్యవైశ్యులు కాగా, ధర్మబద్ధమైన వ్యాపారం వారికే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, పట్టణ శాఖ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, యువజన అధ్యక్షుడు గౌరీ శంకర్,ప్రమాణ స్వీకార మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి గుప్త, గాడిపల్లి భాస్కర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తడకమడ్ల ఆంజనేయులు గుప్త, మాజీ అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, ప్రధాన కార్యదర్శి హరినాథ్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టమని అన్నారు. పేద ఆర్యవైశు ్యల ఆర్థికాభివృద్ధికి, అలాగే సేవా భావం కలిగిన అధ్యక్షులు శేఖర్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్తలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య యువత, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. విధ్యా, వ్యాపార రంగాలతో పాటు రాజకీయ, సామాజిక సేవలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.



నిష్కల్మషమైన మంచి మనస్తత్వం, సేవాభావం, దాతృత్వం కలిగిన గజ్వేల్ ఆర్యవైశ్యులతో తనకు ఎంతో సాన్నిత్యం ఉన్నట్లు గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతం, కృషి, పట్టుదలతో ఎవరిపై ఆధారపడకుండా తమ కష్టాన్ని నమ్ముకుంటూ నిజాయితీగా సంపాదించే ఆర్యవైశ్యులు సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. అయితే వారు సంపాదించిన డబ్బులో కొంత దానధర్మాలు, సేవా కార్యక్రమాలు చేసి శ్రీ వాసవి మాత ఆశీస్సులు పొందుతుండగా, తనకు ఆర్యవైశ్యులు మద్దతుగా, అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. నాచగిరి ఆర్యవైశ్య సత్ర నిర్మాణానికి తన సహకారం అందించగా, తనపై ఎప్పుడూ అదే ప్రేమ, మద్దతు ఉండాలని పేర్కొంటూ అనునిత్యం వారి కష్టసుఖాలలో తాను భాగస్వామి కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్ గుప్త,నక్క రాములు గౌడ్, సుఖేందర్ రెడ్డి, నాచగిరి నిత్యాన్నదాన సత్ర చైర్మన్



కొమురవెల్లి శంకరయ్య గుప్త, ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి గుప్త, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,ఆర్యవైశ్య మహాసభ మండల ప్రధాన కార్యదర్శి సూర ఆంజనేయులు, కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం, ఉపాధ్యక్షులు మల్యాల వెంకటేశం, కొమురవెల్లి రమేష్, పొద్దుటూరు విజయ్, నాగేష్, బల్లి నాగరాజు, పొద్దుటూరు శేఖర్, గంగిశెట్టి ఉమేష్, కైలాస ప్రశాంత్, కాశీనాథ్,సంతోష్, జిల్లా మహిళా విభాగం కోశాధికారి గంగిశెట్టి నాగమణి, గజ్వేల్ పట్టణ అధ్యక్షురాలు శారద, ప్రధాన కార్యదర్శి వినోద, కోశాధికారి జగ్గయ్యగారి లత, ఉపాధ్యక్షురాలు గంగిశెట్టి లక్ష్మి, ఆర్యవైశ్య నాయకులు మహిళలు,యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

**కబురు న్యూస్, మేడిపల్లి,మే 07 :**



శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన ఉత్సవాలను పురస్కరించుకొని మేడిపల్లిలోని గోవిందమాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పంచామృత అభిషేకం,హారతి, భజన కార్యక్రమం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి గోవిందమాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొందోజు వెంకటాచారి, కుమారస్వామి చారి, కూరెళ్ళ లక్ష్మీనారాయణ, సుదర్శన ఆచారి, విశ్వేశ్వర చారి, కాసోజు కృష్ణ బ్రహ్మచారి, కొండపర్తి నరసింహాచారి,కె వేణుగోపాల్ చారి, శ్రీరామోజు వేణు చారి, తాడోజు సోమాచారి, బెజ్జంకి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్..ముగ్గురు పరారీ



**కబురు న్యూస్, పేట్ బషీరాబాద్, మే 7:**
గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని పేట్ బషీరాబాద్ పోలీసులు పట్టుకొనగా మరో ముగ్గురు పరారైన సంఘటన దూళ్ళపల్లి అపీరియల్ పార్క్ వద్ద మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం పేట్ బషీరాబాద్ పోలీసులకు వచ్చిన విశ్వాసనీయ సమాచారం మేరకు 6.5.2025 మంగళవారం రోజు సాయంత్రం 3.30 గంటలకు దొల్లపల్లి అపీరియల్ పార్క్ వద్దకు పేట్ బషీరాబాద్ పోలీసులు వెళ్లారు.అక్కడ ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతనిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పక్కనే ఉన్న ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు. ఒక వ్యక్తిని పట్టుకొని విచారించగా సదాశివ పల్లి, కరీం నగర్ కు చెందిన కమటం భువనేశ్వర్ వయస్సు (22) అని తెలిసింది. అతని వద్ద ఉన్న బ్యాగ్ ను పరిశీలించగా 1.444 గ్రాముల గంజాయి దొరికింది. ఈ మేరకు పోలీసులు అతని వద్ద ఉన్న గంజాయితోపాటు, 250 కెటిఎమ్ బైకును సీజ్ చేశారు. పారిపోయిన వారిలో టింకుఏ వెంకటేష్ , అఖిల్, లడ్డు ఏ మహమ్మద్ అఫ్రిద్ ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు...

# ఇక్కడ దర్శించుకుంటే కంచిలో దర్శించుకున్నట్టే

**- దేవాలయాలను దేశాన్ని రక్షించుకోవాల్సింది మనమే : చిన్న జీయర్ స్వామి -**
**- దేశ రక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి -**

**కబురు న్యూస్, మర్కుక్ మే 07 :**
700 సంవత్సరాల దేవాలయ నిర్మాణంలో పాల్గొనడం సంతోషం మర్కుక్ మండలం వరదరాజ పూర్ గ్రామంలో బునీల సమేత వరదరాజస్వామి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మనం ఖర్చు చేసే దాంట్లో ఎంతో కొంత దేశానికి దేవాలయాలకు ఇచ్చి మన ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. రోమ్ నగరం కంటే ముందే ఈ దేవాలయం నిర్మించబడ్డదని 700 సంవత్సరాల క్రితం గూడ వంశస్థులు ఈ దేవాలయాన్ని నిర్మించాలని కంచిలో దేవాలయం లో జరిగే ప్రతి కంకర్యాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. గుడులు కొత్తవి కట్టడం కాదని పాత దేవాలయాలనే పున ప్రతిష్ట చేసి వాటిని కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వాలు దేవాలయాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి కానీ అలా కావడం లేదన్నారు. దేవాలయాల నుండి కులవృత్తులు, సబ్బండ



వర్గాలు అభివృద్ధి కాబట్టి అన్నారు. 700 సంవత్సరాల పూర్వం నిర్మించబడ్డ ఆలయానికి పున ప్రతిష్ట కార్యక్రమానికి రావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ధన్యత పొంది భగవంతుని ఆశీస్సులు నిండుగా ఉంటాయన్నారు. మరో వెయ్యి సంవత్సరాలు కాలానికి ఈ దేవాలయం పున ప్రతిష్ట కార్యక్రమం నాంది పలకను ఉందన్నారు. పురాతన దేవాలయానికి తన వంతుగా లక్ష పది వేల విరాళం ఇచ్చారు. గతంలో ఇక్కడ జరిగిన సాంస్కృతిక వైభవ వానికి ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని వాటిని నాలుగు సంవత్సరాల్లో గా పూర్తి హంగులతో పూర్వ వైభవం తీసుకొచ్చేలాగా కృషి చేయాలని అన్నారు. దేశంలో జరుగుతున్న దాడులపై ప్రతి ఒక్కరు స్పందించాలని దేశాన్ని ఎవరైనా విచ్చిన్నం చేయాలని చూస్తే కులమత వర్ణ వర్గ తేడా లేకుండా దేశం వైపు చూసేందుకే భయపడాలా చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేవాలయాల ద్వారానే క్రమశిక్షణ ధర్మం అలవర్చుకొని మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని దేవాలయాల పునః ప్రతిష్ట కార్యక్రమం ద్వారా ఈ వైభవాన్ని రాబోయే తరాలకు అందించే బృహత్తర కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మరి కొంతమంది భాగస్వామ్యమై ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. దేవాలయాలు బాగుంటేనే మన ఇల్లు మన గ్రామం మన దేశం బాగుంటుందని దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాల్పడాలని అన్నారు. గత ఐదు నెలల నుండి గ్రామస్తుల సహకారంతో ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ నిరంతర శ్రమ చేయడం మూలంగా అందుకు ఆయనకు ప్రత్యేకంగా చిన్న జీయర్ స్వామి సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ శ్రీనివాస్చార్యులు వరదరాచార్యులు పురుషోత్తమాచార్యులు గోపాల్ వరుణ్ వర్ధనాచార్యులు వేణు పంతులు నరేష్ ప్రవీణ్ నవీన్ కప్పర ప్రసాదరావు డాక్టర్ ఆకుల నరేష్ బాబు అంతనీ నరసింహులు బ్రహ్మానందరెడ్డి రామకృష్ణారెడ్డి చారి గురు బాల బ్రహ్మాచార్యులు స్థపతి తదితరులు పాల్గొన్నారు'

# విఘ్నేశ్వర కోకోనట్ షాప్ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం



**కబురు న్యూస్, గజ్వేల్ మే 07 :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ విఘ్నేశ్వర కోకోనట్ షాప్ యజమాని నరసింహారావు నాగమణి దంపతుల సౌజన్యంతో గజ్వేల్ నల్లవాగుగడ్డ హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా నరసింహారావు నాగమణి దంపతులు మాట్లాడుతూ మా పెళ్లి రోజు సందర్భంగా హనుమాన్ దీక్ష స్వాములకు అన్నప్రసాదం అందజేయడం సంతోషంగా ఉందని అందరికీ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు,హనుమాన్ మాల ధారణ వల్ల సంపూర్ణ ఆరోగ్యం, కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు

# "ఆపరేషన్ సింధూర్" చారిత్రాత్మక నిర్ణయం

**- ఉగ్రవాద శాశ్వత నిర్మూలన మన లక్ష్యం...**
**- భారత సైన్యానికి.. సైన్య అధికారులకు అభినందనలు**
**- అధ్యక్షుడు తుంగతుర్తి రవి**

**కబురు న్యూస్, పీర్జాదిగూడ,మే 07 :**
జమ్మూ కాశ్మీర్ పహాల్గం ఉగ్రదాడిని తిప్పికొడుతూ భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై చేసిన "ఆపరేషన్ సింధూర్" సూపర్ సక్సెస్ అయిన నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, భారత సైన్యం యొక్క వీర, పరాక్రమాలకు ఇది నాంది అని, సుమారు 25 మంది హిందువులను లక్ష్యంగా విచక్షణారహితంగా చంపిన



ఉగ్రవాదులకు,దాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి భారత దెబ్బను పాకిస్తాన్ కి రుచి చూపించిందని,సామాన్య ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా మొన్న సైన్యం చేసిన ఈ ఆపరేషన్ విశ్వవ్యాప్తంగా భారత్ గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని మరోసారి చాటి చెప్పిందని,ఇదే స్ఫూర్తితో ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని యావత్ భారత ప్రజలు ఒక్కటై భారత సైన్యానికి,భారత ప్రభుత్వానికి అండ దండగా ఉంటారని,భవిష్యత్తులో ఉగ్రవాదం అనే ఊసే లేకుండా చేసే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు.అదేవిధంగా ప్రతి భారతీయుడు అప్రమత్తంగా ఉంటూ,మన భారత సైన్యానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ.. ఉగ్రదాడిలో బలైన అమరులకు మరోసారి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

**- జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సమ్మె నోటీసుల పంపిణీ**

**కబురు న్యూస్, కుత్బుల్లాపూర్, మే 7:**
కార్మిక వ్యతిరేక చట్టాలను, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సిఐటియు మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె నోటీసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. అంతేకాకుండా కార్పోరేట్, అనుకూల విధానాలకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందన్నారు. కావున దీనిని వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న మెజార్టీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 20వ



తారీకు జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె నోటీసులు యాజమాన్యాలకు అందజేశామన్నారు. దేశవ్యాప్త సమ్మెకు పరిశ్రమ యాజమాన్యాలు కూడా పూర్తి మద్దతు తెలియజేయాలని వారిని కోరారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 78 సంవత్సరాల అయినా కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం ఉన్న చట్టాలను రద్దుచేసి యజమానులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకురావడం బాధాకరమన్నారు. 12 నుంచి 16 గంటల పనిని చట్టబద్ధత చేసి సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. కార్మికుల పని స్థలాల దగ్గర గేటు మీటింగులు, కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించి రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడ్లను రూపొందించారన్నారు. సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడ్ల ద్వారా తీసుకువచ్చారన్నారు. కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు నల్ల చట్టాలను తిప్పి కొట్టాలన్నారు. కావున కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాపాడుకునేందుకు ఈనెల 20వ తారీకు జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య, మండల నాయకులు కృష్ణ, సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

**- పసుపు కొమ్ములతో వాసవి మాతకు అభిషేకం**

**కబురు న్యూస్, గజ్వేల్ మే 07 :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కొమ్ములతో అభిషేకం నిర్వహించి, సామూహిక వాసవి కన్యకా పరమేశ్వరి పారాయణం, కుంకుమార్చన, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, వాసవి మాత కీర్తనలు భజనలు ఆలపించి, కన్యకా పరమేశ్వరి మాతను, ప్రత్యేకంగా పూజించారు, అనంతరం ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ నూతన కమిటీ కార్యవర్గం సభ్యుల ప్రమాణ స్వీకార

# ఉప్పల్ మల్లాపూర్ మెయిన్ ఫ్లవర్ అపార్ట్మెంట్లో మాక్ డ్రిల్..






**- మాక్ డ్రిల్ ను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం**

**కబురు న్యూస్, మేడ్చల్ జిల్లా మే7:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సైరన్ మొగ గాని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ గ్రామం మే ఫ్లవర్ గ్రాండ్ అపార్ట్మెంట్ల సముదాయంలో మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగింది అత్యవసర పరిస్థితులలో ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో మాకు డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు పోలీసు ఫైర్ మెడికల్ హైడ్రా వివిధ శాఖల సంయుక్త సహకారంతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ మాక్ డ్రిల్ ను పరిశీలించారు

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 మందికి - 19,500/- జరిమానా

**-గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి -**




**కబురు న్యూస్,గజ్వేల్ మే 07 :** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 13, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి 13 మందికి ? 19,500/-వేల రూపాయల జరిమాన విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూలి మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలుసుకోవడం చాలా ముఖ్యం



**కబురు న్యూస్, సిద్దిపేట మే 07:** సిద్ధిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ , ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ సిద్దిపేట శిరిడి సాయి బాబా ఆలయంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ వారు నిర్వహిస్తున్న బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించడం జరిగింది. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, మరియు సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియంత్రణలో వాడే స్పీడ్ లేజర్ గన్, బ్రీత్ అనలైజర్, ఎల్ఇడి బ్యాట్స్, విహెచ్ఎఫ్ సెట్స్, ఒక పనితీరు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట జిల్లా యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ తోట అశోక్, సభ్యులు తోట సతీష్, తోట సంధ్య, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ ఉమేష్, కానిస్టేబుల్స్ రమేష్, జగదీష్, అఖిల్, మహేందర్ హెూంగార్డు హబీబ్, కిషన్ పాల్గొన్నారు.

# ఇందిరాపార్క్ మహాధర్నకై డిఎంహెచ్ఓ కు వినతి ఏఐటీయూసీ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి

**కబురు న్యూస్, హనుమకొండ జిల్లా మే 07:** కలెక్టరేట్లో హనుమకొండ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.అల్లం.అప్పయ్య కి వినతిపత్రం ఇచ్చిన ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మే 20 న ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే ఇందిరా పార్క్ మహా ధర్నా కార్యక్రమాన్ని




జయప్రదం చేయాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఎన్. హెచ్ ఎంలో 78 క్యాడర్స్ లో పని చేస్తున్న 17541 ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 61 సంవత్సరం దాటిన వాళ్ళందరికీ నెలకు 25000 పెన్షన్ ఇచ్చి రిటర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు వర్తింపచేయాలి. ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకై ఒక్కరోజు మహాధర్నా హైదరాబాద్ ఇందరా పార్క్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తుల విష్ణుమూర్తి ఏఐటియుసి హనుమకొండ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...


# రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రధాని మోడీ..!



పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద స్థావరాలపై దాడుల అనంతరం రాష్ట్రపతితో ప్రధాని సమావేశం. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్యకు సంబంధించిన వివరాలను రాష్ట్రపతికి వివరించిన ప్రధాని.

# మూడు రాష్ట్రాలను ఓ ఊపు ఊపిన 'గాలి' రాజకీయ జీవితం ఖతం..?


**కబురు న్యూస్, కర్ణాటక స్టేట్ మే 7:** 'ఈ గాలిని ఆపాలి'.. 2007 సమయంలో యూపీఏ చైర్ పర్సన్ గా దేశాన్ని శాసించే స్థితిలో ఉన్న సోనియాగాంధీ స్వయంగా చేసిన వ్యాఖ్య.. ఇప్పుడంటే చాలామంది హెలికాప్టర్లు, ప్రయివేట్ జెట్ లు కొంటున్నారు. ఆయన దాదాపు 20 ఏళ్ల కిందటే వాడారు.కర్ణాటకలో బళ్లారి వంటి జిల్లాను గుప్పిట పట్టిన బలం.. ఇల్లంతా బంగారం.. బంగారు పళ్లెంలో భోజనం.. అత్యంత అట్టహాసంగా కుమార్తె వివాహం.. తుప్పు పట్టి పోయేంతగా 53 కిలోల బంగారు నగలు.. బీజేపీ వంటి జాతీయ పార్టీని కర్ణాటకలో శాసించే స్థాయిలో బలం.. దేన్నయినా డబ్బుతో కొట్టగల బలగం....ఇదంతా తెలుగువారైన సాధారణ కానిస్టేబుల్ కుమారుడి ప్రస్థానం. ఓ రకంగా అతడిది ఎవరూ ఊహించని ప్రస్థానం.. మరో రకంగా కొందరికి అవినీతి సామ్రాజ్యం.15 ఏళ్ల కిందటి వరకు ఆయన పేరు చెబితేనే




జాతీయ స్థాయిలో సంచలనం.. మరిప్పుడు..? రాజకీయంగా ఆదరించిన పార్టీ పక్కనపెడితే.. సొంత పార్టీ పెట్టుకున్నారు.. ఒకప్పుడు బళ్లారిలో ఆయన మాట శాసనం. మరిప్పుడు పట్టు పూర్తిగా సడలింది..ఇదంతా మైనింగ్ కింగ్ గా పేరున్న గాలి జనార్దనరెడ్డి గురించి. చిత్తూరు జిల్లా నుంచి వెళ్లి కర్ణాటకలో సెటిలైన సాధారణ కానిస్టేబుల్ కుమారుడైన ఆయన ఆర్థికంగా, రాజకీయంగా చకచకా ఎదిగారు. ఇప్పుడు అంతే కష్టాల్లో పడ్డారు.2009 తర్వాత గాలి జనార్దనరెడ్డి జీవితం మారిపోయింది. రాజకీయంగా కష్టాలు మొదలయ్యాయి. అదే సమయంలో ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) కేసు చుట్టుముట్టింది. చివరకు అదే కేసులో ఇప్పుడు ఆయనకు జైలు శిక్ష పడింది. రూ.వందల కోట్ల (రూ.500 కోట్లని అంటారు) ఖర్చుతో కూతురు పెళ్లి, ఇంట్లో బంగారం సింహాసనం కిరీటాలు.. ఇవీ గాలి గురించి అప్పట్లో వచ్చిన కథనాలు.. ఇప్పటికే చాలా సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన ఆయన మరోసారి జైలుకు వెళ్లే పరిస్థితి.ఒకప్పుడు పట్టుబట్టి మరీ తనకు, తన సోదరుడికి, సన్నిహిత మిత్రుడికి కర్ణాటకలో మంత్రి పదవులు పొందిన గాలి జనార్దన రెడ్డి.. ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేరు. ఎందుకంటే ఏడేళ్ల జైలు శిక్ష పడింది కాబట్టి. ..మొత్తానికి గాలి ప్రాభవం అలా వెలిగి ఇలా మాయమైంది.

# ముగ్గురు కార్మికుల ప్రాణాలు బలికొన్న రాంకీ సంస్థ..?

- నిబంధనలు పాటించని డంపింగ్ యార్డ్ యాజమాన్యం..
- పవర్ ప్రాజెక్టులో లిఫ్టు తెగి ముగ్గురు కార్మికులు మృతి...
- రాంకి యాజమాన్య నిర్లక్ష్యంపై భగ్గుమన్న కార్మిక సంఘాలు..
- ఉత్తరప్రదేశ్ చెందిన సురేష్ ప్రకాష్ అమిత్రాయులు అక్కడికక్కడే మృతి..
- యాజమాన్య నిర్లక్ష్యంపై దర్యాప్తు చేయాలి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి.
- తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం డిమాండ్....






**కబురు న్యూస్, జవహర్ నగర్ కాప్రా మే 7:** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రాంకిచెత్త రాంకి డంపింగ్ యార్డులోని పవర్ ప్రాజెక్ట్ ఫేస్-2 చిమ్నీలో పనిచేస్తుండగా ప్రమాద వశాత్తూ లిఫ్ట్ తెగి పడి 1) సురేష్ సర్కార్(21), 2) ప్రకాష్ మండల్( 24), 3) అమిత్రాయ్ (20) అనే ముగ్గురు కార్మికులు మృతి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న జవహర్ నగర్ పోలీసులు...ముగ్గురు కార్మికుల ప్రాణాలు బలి కొన్న రాంకీ సంస్థ..మృతులకు నష్టపరిహారం చెల్లించాలి. తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు..అమర్ రామ్ కి చెత్త డంపింగ్ యార్డ్ నిర్లక్ష్య మూలంగానే బీహార్ కు చెందిన ముగ్గురు కార్మికులు మృతి చెందారని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమర్ ఆరోపించారు. ఎలాంటి సేఫ్టీ లేకుండా రామ్కి యాజమాన్యం నిర్లక్ష్యమే ముగ్గురి మృతికి కారణమని ఆయన ఆరోపించారు. నిబంధనలు పాటించని డంపింగ్ యార్డ్ సంస్థపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు బతుకుతెరువు కోసం ఉత్తరప్రదేశ్ నుండి వలస వచ్చి డంపింగ్ యార్డ్ లో విధులు నిర్వహిస్తున్న సురేష్ ప్రకాష్ అమిత్రాయులు లకు రామ్ కి చెత్త డంపింగ్ యార్డ్ యాజమాన్యం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి మాజీ మేయర్ నిరంతర కృషి

**- ప్రధాన రోడ్ల సుందరీకరణకు 33 కోట్ల హెచ్ఎండిఏ నిధులు**

**కబురు న్యూస్, బోడుప్పల్,మే7 :** బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని, దీనిఫలితంగానే బోడుప్పల్ ప్రధాన రోడ్లను సుందరీకరణ చేయడానికి ఎచ్ఎండిఏ అధికారులు సంసిద్ధమైయ్యారు.ఎచ్ఎండిఏ నుండి 33 కోట్ల నిధుల విడుదల చేశారు. బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లోని ప్రధాన రహదారులను ఎచ్ఎండిఏ ఈఈ శ్రీనివాస్,ఎచ్ఎండిఏ ఏఈ విశ్వతేజ,బోడుప్పల్ మున్సిపల్



కమిషనర్ శైలజ ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పరిశీలించారు.త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. వరంగల్ జాతీయ రహదారి నుండి బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వరకు గల ప్రధాన రహదారి వెడెల్పు బీటి రోడ్డు వరకు నాలుగు కోట్ల 70 లక్షలు, మున్సిపల్ కార్యాలయం నుండి చెంగిచెర్ల చింతలచెరువు వరకు రహదారి వెడల్పు మరియు బీటీ రోడ్డు కొరకు 14 కోట్ల 60 లక్షలు, అంబేద్కర్ విగ్రహం వరకు రహదారి వెడల్పు మరియు బీటీ రోడ్డు కొరకు 10 కోట్ల 45 లక్షలు, మల్లికార్జున స్వామి దేవాలయం నుండి మల్లాపూర్ రహదారి వెడల్పు మరియు వీధి రోడ్డు కొరకు 4 కోట్ల 70 లక్షలతో త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర డీఈఈ చిరంజీవి ,ఏఈ,మాజీ కార్పోరేటర్లు కొత్త చందర్ గౌడ్ ,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి ,భూక్య సుమన్ నాయక్ ,చీరాల నర్సింహ్మ నాయకులు పులకండ్ల జంగారెడ్డి పాల్గొన్నారు.

# లంచం తీసుకోవడం ఎందుకు! ఏడవడం ఎందుకు..!

**కబురు న్యూస్, ములుగుజిల్లా మే7 :** "ఫిర్యాదిధారుని వైద్య సెలవులకు సంబంధించిన జీతం బిల్లులను సిద్ధం చేయడానికి వాటిని ములుగు జిల్లా ఖజానా కార్యాలయానికి సమర్పించడానికి" అధికారిక అనుకూలతను చూపించేందుకు అతని నుండి రూ.25,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా



అధికారులకు పట్టుబడ్డ ములుగు జిల్లా ప్రజా పరిషత్తు యొక్క ముఖ్య కార్యనిర్వహణ అధికారి వారి కార్యాలయం లో పనిచేస్తున్న సూపరింటెండెంట్ - జి. సుధాకర్ జూనియర్ అసిస్టెంట్ - ఎస్. సౌమ్య". ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ

కబురు
KABURU TELUGU DAILY
గురువారం మే 08 2025




# వినోదాత్మక చిత్రం సింగిల్

## నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ

కబురు సినిమా మే 07:

'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.



# రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

కబురు సినిమా మే 07:

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠి రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.

# తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# నా మనసు చెప్పిందే చేస్తుంటా!

కబురు సినిమా మే 07:

"ఏదైనా ఓ పెద్ద ప్రయత్నం చేయాలన్నప్పుడు సాహసాలకి సిద్ధం కావల్సిందే. నటిగా కొనసాగితే నాకు సురక్షితమైన ప్రయాణం ఉంటుంది. కానీ కొత్త కథలు చెప్పాలి... చెప్పేందుకు అందరికీ అవకాశం ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది. అందుకోసమే సాహసమైన నిర్ణయం తీసుకుని నిర్మాతగా మారాను" అన్నారు అగ్ర కథానాయిక సమంత . నటిగా తనదైన ముద్ర వేసిన ఆమె... నిర్మాణంలోకీ అడుగుపెట్టారు. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై తొలి ప్రయత్నంగా 'శుభం' చిత్రాన్ని నిర్మించారు. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సమంత మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.



**నిర్మాణంలోకి అడుగు పెట్టాలనే ఆలోచన ఎప్పుడొచ్చింది?**

నటిగా ప్రయాణం చేస్తున్నప్పుడే.. ఈ రంగంలో ఇది కాకుండా ఇంకా ఏదో చేయాలని నా మనసు చెబుతూ ఉండేది. కానీ వరుస సినిమాలతో సమయం దొరికేది కాదు. ఉన్నట్టుండి నేను అనారోగ్యానికి గురయ్యాక ఓ పెద్ద విరామం వచ్చింది. ఇక సినిమాల్లో నటిస్తానో లేదో కూడా అర్థం కాలేదు. అప్పుడే ఒకవేళ నేను నటించకపోతే, సినిమాలు నిర్మించవచ్చు కదా అనిపించింది. పదిహేనేళ్లుగా ఈ రంగంలో నాకు అనుభవం ఉంది. అందుకే ఎలాంటి హడావుడి లేకుండా సినిమాని ప్రారంభించా. పూర్తి చేశాకే ఈ విషయం అందరికీ చెప్పాను.

**అసలు 'శుభం' కథేమిటి? మీ నిర్మాణ సంస్థకి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అని నామకరణం చేయడానికి కారణం?**

నా చిన్నప్పుడు 'బ్రౌన్ గర్ల్ ఇన్ ది రెయిన్... ట్రాలాలా' అంటూ ఓ పద్యం పాడుకునేవాళ్లం. అది గుర్తొచ్చే నిర్మాణ సంస్థకి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అని పెట్టా. ఇక ఇందులో నిర్మించిన తొలి సినిమా 'శుభం' కథ విషయానికొస్తే... ఈ కథంతా కూడా ధారావాహికతో ముడిపడి ఉంటుంది. ధారావాహికలకి శుభం కార్డు ఎప్పుడు పడుతుందా అని మనమంతా ఎదురు చూస్తుంటాం. ఈ సినిమా కథకీ, ధారావాహికకీ సంబంధం ఏమిటన్నది సినిమా చూస్తే అర్థం అవుతుంది.

**మీరు అనుకుంటే పేరున్న తారలతో సినిమాలు చేయొచ్చు. కానీ తొలి సినిమాని కొత్తవాళ్లతోనే చేయడానికి కారణం**

నటిగా నాకు తొలి అవకాశాన్ని దర్శకుడు గౌతమ్ మేనన్ ఇచ్చారు. ఆయన అనుకుంటే ఆ సమయంలో టాప్ హీరోయిన్లు ఎవరైనా నటించేవారు. కానీ కొత్త అమ్మాయినైన నాకు అవకాశం ఇచ్చారు. అలా కొత్తవాళ్లని ప్రోత్సహించాలనేదే నా లక్ష్యం. ఇందులో నటించినవాళ్లని చూస్తున్నప్పుడు నాకు నా పాత రోజులు గుర్తొచ్చాయి. శ్రియ, శ్రావణి, షాలిని... ఇలా ప్రతి ఒక్కరూ ఈ సినిమా కోసం కష్టపడ్డారు. సామాజిక మాధ్యమాలు చూస్తే ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నారని అర్థమవుతోంది. వాళ్లకు తగిన అవకాశం దొరికితే అద్భుతాలు జరుగుతాయని నా నమ్మకం. నటిగా కొనసాగుతున్నప్పుడు నేను నిర్మాతల కథానాయికని అనుకునేదాన్ని. ఈ సినిమా ప్రయాణం తర్వాత నిర్మాతల కష్టాలు నాకు కొన్నే అర్థమైనట్టు అనిపించింది. ఒక్క రోజు ఒక్క సన్నివేశం అనుకున్నట్టుగా జరగకపోతే ఎంత సమయం, డబ్బు వృథా అవుతుందో ఇప్పుడు ఇంకా బాగా అర్థమైంది.

**ఇందులో మీరు అతిథి పాత్రలో సందడి చేయబోతున్నారు కదా.. ఆ పాత్ర సంగతులేమిటి**

కొంచెం కీలకమైన పాత్రే. మొదట ఆ పాత్రని నేను చేయాలనుకోలేదు. కానీ ఓ నిర్మాతగా నేను వేరొకరి దగ్గరకు వెళ్లి సాయం కోరాలనిపించలేదు. అందుకే ఆ పాత్రని నేనే చేశా. మే 9 విడుదలకు మంచి రోజు. వేసవి కావడంతో కుటుంబమంతా కలిసి థియేటర్‌కి వచ్చేందుకు వీలుంటుంది. అనుకోకుండానే మంచి సమయానికి మా సినిమా విడుదలవుతోంది. నటిగా ఓ శుక్రవారం ఎలా ఉంటుందో నాకు అనుభవమే. నిర్మాతగా ఇప్పుడు నా సినిమా కోసం ఎదురు చూస్తుంటే ఇదివరకటికంటే భయంగా, ఆత్రుతగా ఉంది. కానీ 'శుభం'పై నాకు పూర్తి నమ్మకం ఉంది.

**పెద్ద నిర్మాణ సంస్థలు కూడా ఆచితూచి అడుగులేస్తున్నాయి. ఈ దశలో మీరు నిర్మాణంలోకి అడుగు పెట్టడంపై సరైన నిర్ణయమే అనిపించిందా**

చిత్ర పరిశ్రమలో చాలామంది 'ఇప్పుడు నిర్మాణంలోకి ఎందుకమ్మా..' అన్నారు (నవ్వుతూ). ప్రేక్షకుల్ని థియేటర్‌కి తీసుకురావడం ఇప్పుడు నిజంగా చాలా కష్టమైన పని. కానీ నేను కంటెంట్‌ని బలంగా నమ్ముతాను. స్టార్‌ల తరహాలోనే మంచి కంటెంట్ కూడా ప్రేక్షకుడిని థియేటర్‌కి తీసుకొస్తుందని నమ్ముతాను. ఆ నమ్మకమే నన్ను ముందుకు నడిపించింది. నేను ఓ నటిగా తీసుకునే నిర్ణయాల్లోనూ, వ్యాపారం పరంగా తీసుకునే నిర్ణయాల్లోనూ నా హృదయాన్నే అనుసరిస్తాను. అది ఏం చెబితే అదే చేస్తాను. నిర్మాతగా నాకు భవిష్యత్తు ఉంటుందో లేదో నా తొలి సినిమా తర్వాత తెలుస్తుంది (నవ్వుతూ). మంచి కథలు చెప్పాలన్నదే నా ప్రయత్నం.

**నటిగా మీరు తీసుకున్న ఈ విరామంలో మీకు కొత్తగా అర్థమైన విషయాలు ఏమైనా ఉన్నాయా? మీరు చేయనున్న కొత్త సినిమాల సంగతులేమిటి?**

మళ్లీ నా వ్యక్తిగతం గురించి జీవితంలో మాట్లాడను. అదొక్కటి మాత్రం బాగా అర్థమైంది (నవ్వుతూ). ఇక నా సినిమాల విషయానికొస్తే 'శుభం' విడుదలైన తర్వాత నా నిర్మాణ సంస్థలోనే రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని సెట్స్‌పైకి తీసుకెళుతున్నా. అట్లీ దర్శకత్వంలో నేను నటిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది కానీ, అందులో నిజం లేదు. అట్లీ నాకు మంచి స్నేహితుడు. మేం భవిష్యత్తులో ఏదైనా చేస్తాం కానీ, ప్రస్తుతానికైతే లేదు.

# బాలీవుడ్ టుడు అమీర్‌తో అల్లు అర్జున్ భేటీ

కబురు సినిమా మే 07:

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.



# ఓటిటిలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్

కబురు సినిమా మే 07:




'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్ఘీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com